# కొలతలు – ప్రమాణాలు

కొలతలకు సంబంధించిన అంశాలపై పోటీ పరీక్షల్లో తరచుగా ప్రశ్నలు వస్తున్నాయి. కాబట్టి అభ్యర్థులు నిత్య జీవితంలో ఉన్న 'కొలతలు – ప్రమాణాల'పై దృష్టి కేంద్రీకరించడం ద్వారా మార్కులు పొందడం సులభతరం అవుతుంది.

కొలతల ప్రాముఖ్యాన్ని వివరించిన శాస్త్రవేత్త లార్డ్ కెల్విన్. (కెల్విన్ చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆయన జ్ఞాపకార్థం ఎస్ఐ పద్ధతిలో ఉష్ణోగ్రతకు ప్రమాణం 'కెల్విన్' (K) అని ఇచ్చారు.)

**కొలత:** ఒక తెలియని వస్తువు విలువను, విలువ తెలిసిన వస్తువుతో పోల్చడాన్ని 'కొలత' అంటారు.

కొలత పద్ధతులు ప్రధానంగా మూడు రకాలు. అవి..

1) ఎఫ్.పి.ఎస్ పద్ధతి

2) సి.జి.ఎస్ పద్ధతి

3) ఎం.కె.ఎస్ పద్ధతి

| పద్ధతి | భౌతికరాశులు – ప్రమాణాలు | | |
|---|---|---|---|
| | పొడవు | ద్రవ్యరాశి | కాలం |
| ఎఫ్.పి.ఎస్. | అడుగు | పౌండ్ | సెకన్ |
| సి.జి.ఎస్. | సెం.మీ. | గ్రామ్ | సెకన్ |
| ఎం.కె.ఎస్. | మీ. | కేజీ | సెకన్ |

- అన్ని పద్ధతుల్లో ఒకే ప్రమాణం ఉన్న భౌతికరాశి: కాలం.
- 1 కిలో = 2.2 పౌండ్లు

  పౌండ్ = 0.45 కిలో

**భౌతికరాశి:** పరిమాణం, ప్రమాణాలు ఉన్న దాన్ని 'భౌతికరాశి' అంటారు.

భౌతికరాశులు ప్రధానంగా రెండు రకాలు అవి...

1) ప్రాథమిక భౌతికరాశులు

2) వ్యుత్పన్న భౌతికరాశులు

1. **ప్రాథమిక భౌతికరాశులు:** ఇవి ఇతర భౌతిక రాశులపై ఆధారపడని, స్వతంత్ర భౌతికరాశులు. ప్రాథమిక భౌతిక రాశుల ప్రమాణాలను 'ప్రాథమిక ప్రమాణాలు' అంటారు.

| ప్రాథమిక భౌతికరాశి | ప్రమాణం |
|---|---|
| పొడవు | మీటరు |
| ద్రవ్యరాశి | కిలో |
| కాలం | సెకను |
| ఉష్ణోగ్రత | కెల్విన్ (K) |
| కాంతి తీవ్రత | క్యాండెలా (cd) |
| విద్యుత్ ప్రవాహం | ఆంపియర్ (A) |
| పదార్థ రాశి | మోల్ |
| సమతలకోణం | రేడియన్ (rad) |
| ఘనకోణం | స్టెరేడియన్ (srad) |

**మోల్:** పదార్థ పరమాణు ద్రవ్యరాశికి లేదా అణు ద్రవ్యరాశికి సమానమైన పదార్థంలో ఉన్న కణాల సంఖ్య.

- ఏ పదార్థంలోనైనా ఒక మోల్‌లో ఉండే కణాల సంఖ్య స్థిరం.

www.sakshieducation.com

దీన్ని NA తో సూచిస్తారు.

NA = 6.023 × $10^{23}$

- మోల్ అనే పదాన్ని 'విల్ హెల్మ్ ఆస్వాల్డ్' అనే శాస్త్రవేత్త లాటిన్ పదం 'మోల్స్' నుంచి తీసుకున్నాడు.
- లాటిన్ భాషలో మోల్స్ అంటే 'కుప్ప'.
- మోల్ పదార్థ ద్రవ్యరాశిని గ్రాముల్లో వ్యక్త పర్చడాన్ని 'మొలార్ ద్రవ్యరాశి' అంటారు.

2. **వ్యుత్పన్న భౌతికరాశులు:** ఇవి ప్రాథమిక భౌతికరాశులపై ఆధారపడతాయి.

వ్యుత్పన్న భౌతికరాశుల ప్రమాణాలను 'వ్యుత్పన్న ప్రమాణాలు' అంటారు.

| వ్యుత్పన్న భౌతికరాశి | ఎస్ఐ ప్రమాణం |
|---|---|
| వడి, వేగం | m/s |
| త్వరణం | $m/s^2$ |
| బలం | N |
| శక్తి, పని, ఉష్ణం | Nm లేదా J |
| ద్రవ్యవేగం | kgm/s |
| టార్క్ | Nm లేదా J |
| ప్రచోదనం | Ns |
| సామర్థ్యం | J/s లేదా watt |
| పీడనం | $N/m^2$ లేదా pa |
| తలతన్యత | N/m |
| పౌనఃపున్యం | $Sec^{-1}$లేదా Hz (హెర్ట్జ) |
| విద్యుత్ పొటెన్షియల్ | Volt |
| విద్యుత్ నిరోధం | Ohm (ఓమ్) |
| విద్యుత్ కెపాసిటర్ | Farad |
| ధ్వని తీవ్రత | dB (డెసిబుల్) |
| విద్యుచ్ఛక్తి | Kwh |
| విద్యుదావేశం | Coulomb లేదా As |
| తరంగదైర్ఘ్యం | λ (లాంబ్డా) |

## వివిధ రకాల ప్రమాణాలు - ప్రాముఖ్యాలు

1. **కిలోమీటర్:** దూరాలను కొలవడానికి.
2. **మైల్:** భూమిపై దూరాలు కొలిచే పెద్ద ప్రమాణం.
   మైల్ = 1.609 కి.మీ. = 1,609 మీటర్లు.
3. **నాటికల్ మైల్(nm):** నీరు, వాయు ఉపరితలాల పొడవులు కొలవడానికి.
   1 nm = 1.852 కి.మీ. = 1,852 మీ.
4. **క్యూసెక్:** నీటి ప్రవాహరేటును కొలవడానికి.

1 క్యూసెక్ = 7.48 గాలెన్లు / సెకన్

= 28.316 లీటర్లు / సెకన్

1 గాలెన్ = 3.785 లీటర్లు

5. **టీఎమ్‌సీ:** రిజర్వాయర్‌లలో నిల్వ ఉన్న నీటి ఘన పరిమాణం కొలవడానికి.

టీఎమ్‌సీ = వెయ్యి మిలియన్ ఘనపు అడుగులు

$= 1000\times10^{6}$ ఘ. అ.

$= 100\times10^{7}$ ఘ. అ.

టీఎమ్‌సీ = శత కోటి ఘనపు అడుగులు

6. **ఫాథమ్:** నీటి లోతులు కొలవడానికి.

1 ఫాథమ్ = 6 అడుగులు = 1.8మీ. = 180 సెం.మీ.

7. **ఆస్ట్రానామికల్ యూనిట్ (A.U.):** భూమికి, సూర్యుడికి మధ్య దూరం కొలవడానికి.

1 A.U = $1.495\times10^{11}$మీ. = 149.5 మిలియన్ కి.మీ.

8. **కాంతి సంవత్సరం (L.Y.):** భూమికి, నక్షత్రాలకు మధ్య దూరం కొలవడానికి.

1 L.Y. = $9.46\times10^{12}$ కి.మీ.

1 L.Y. = $9.46\times10^{15}$ మీ.

కాంతి శూన్యంలో ఒక సంవత్సర కాలంలో ప్రయాణించిన దూరాన్ని 'కాంతి సంవత్సరం' అంటారు.

9. **పార్‌సెక్ (par-sec):** నక్షత్రాల మధ్య దూరం కొలవడానికి.

1 పార్‌సెక్ = 3.26 కాంతి సంవత్సరాలు

- ఖగోళ దూరాలు కొలిచే అతిపెద్ద ప్రమాణం: పార్‌సెక్
- దూరాలను కొలిచే అతిచిన్న ప్రమాణం: ఫెర్మి

1 ఫెర్మి = $10^{-15}$

'ఫెర్మి' పరమాణు కేంద్రక వ్యాసం కొలవడానికి ఉపయోగపడుతుంది.

10. **కిలో:** పదార్థ ద్రవ్యరాశులు కొలవడానికి.

11. **ఏఎమ్‌యూ (అటామిక్ మాస్ యూనిట్):** పరమాణు ద్రవ్యరాశి కొలవడానికి.

1 ఏఎమ్‌యూ = 9.31.5 ఎమ్ఈవీ

12. **సి.ఎస్.ఎల్.(చంద్ర శేఖర్ లిమిట్):** సూర్యుడి కంటే అధిక ద్రవ్యరాశి ఉన్న నక్షత్రాలను కొలవడానికి.

**సి.ఎస్.ఎల్.**=$1.4 \times$ Ms (Ms = $2 \times 10^{30}$ kg)

= $1.4 \times 2 \times 10^{30}$ కిలోలు

(Ms సూర్యుడి ద్రవ్యరాశి)

**సి.ఎస్.ఎల్.** = $2.8 \times 10^{30}$ kg

13. **బేల్:** పత్తిని కొలవడానికి.

1 బేల్ =170 కిలోలు

14. **క్యారెట్:** బంగారం, వజ్రాల స్వచ్ఛతను కొలవడానికి.

1 క్యారెట్ = 0.2 గ్రాములు = 200 మిల్లీ గ్రాములు

- స్వచ్ఛమైన బంగారం = 24 క్యారెట్లు

24 క్యారెట్లు = $24 \times 0.2$ గ్రాములు = 4.8 గ్రాములు = 4,800 మిల్లీ గ్రాములు

- ఆభరణాల తయారీకి వాడే క్యారెట్ల సంఖ్య = 22 క్యారెట్లు
- ఆభరణాల తయారీలో బంగారానికి కలిపే మూలకాలు: రాగి, వెండి.
- బంగారం లాటిన్ పేరు: ఆరమ్ (Au)
- బంగారం పరమాణు సంఖ్య: 79
- బంగారాన్ని 'కింగ్ ఆఫ్ ద మెటల్స్' అంటారు.

15. **ఔన్స్:** పిండం ద్రవ్యరాశిని కొలవడానికి.

    1 ఔన్ = 28.35 గ్రాములు

16. **సెకన్:** కాలానికి ప్రామాణికంగా వాడుతున్నారు.
17. **షేక్:** కాలానికి అతి చిన్న ప్రమాణం.

    షేక్ = $10^{-8}$ సెకన్

- ఒక గొలుసు చర్య జరగడానికి పట్టేకాలం.

18. **కాస్మిక్ సంవత్సరం:** సూర్యుడు, పాలపుంత చుట్టూ పరిభ్రమణం చేయడానికి పట్టే కాలం.

    1 కాస్మిక్ సంవత్సరం = 250 మిలియన్ సంవత్సరాలు.

- కాలాన్ని కొలవడానికి ఉపయోగించే అతిపెద్ద ప్రమాణం ఇది.
- నీడల ఆధారంగా సమయాన్ని కొలిచే పరికరం: సన్‌డయల్
- భూమికి అతి సమీపంగా పరిభ్రమించే కృత్రిమ ఉపగ్రహం ఆవర్తన కాలం: 84.6 నిమిషాలు లేదా 5,000 సెకన్లు.
- భూమి చుట్టూ చంద్రుడు ఒక పూర్తి పరిభ్రమణం చేయడానికి పట్టే కాలం: 27.3 రోజులు

19. **బ్యారెల్:** వ్యాపార సరళిలో ఇంధనాలు కొలవడానికి.

    1 బ్యారెల్ = 159 లీటర్లు.

    **ఘన పరిమాణం:** నియమిత ద్రవ్యరాశి ఉన్న పదార్థం ఆక్రమించే ప్రదేశం.

    సి.జి.ఎస్. ప్రమాణం - సెం.మీ.$^3$

    ఎస్.ఐ. ప్రమాణం - మీ.$^3$

    **సాంద్రత :** నియమిత ద్రవ్యరాశి ఉన్న పదార్థం ఆక్రమించే ఘన పరిమాణం.

    D = m (ద్రవ్యరాశి)/v(ఘన పరిమాణం)

    సి.జి.ఎస్. ప్రమాణం - గ్రా./సెం.మీ.$^3$

    ఎస్.ఐ. ప్రమాణం - కిలో / మీ.$^3$

- నీటి సాంద్రత = 1 గ్రా./సెం.మీ.$^3$
- మంచు సాంద్రత = 0.9 గ్రా./సెం.మీ.$^3$
- శని గ్రహం సాంద్రత = 0.73 గ్రా./సెం.మీ.$^3$

  **గమనిక:** మంచు, శని గ్రహం సాంద్రతలు నీటి సాంద్రత కంటే తక్కువ. కాబట్టి అవి నీటిలో తేలుతాయి.

- పాదరసం సాంద్రత = 13.6 గ్రా./సెం.మీ.$^3$

www.sakshieducation.com

## పరికరాలు - ప్రయోజనాలు

| పరికరం | ప్రయోజనం |
|---|---|
| రిక్టర్‌స్కేల్ | భూకంప తీవ్రతను కొలవడానికి. |
| అల్టీమీటర్ | విమానాలు వెళ్లే ఎత్తు కొలవడానికి. |
| బోలోమీటర్ | ఉష్ణ వికిరణ తీవ్రత కొలవడానికి. |
| హైడ్రోఫోన్ | నీటిలో ధ్వనివేగం కొలవడానికి. |
| ఓడోమీటర్ | వాహనాలు ప్రయాణించిన దూరం కొలవడానికి. |
| స్పీడోమీటర్ | వడిని కొలవడానికి. |
| యూడోమీటర్ | వర్షపాతం కొలవడానికి. |
| ఎనిమో మీటర్ | (గాలి) పవన వేగం, దిశను కొలవడానికి. |
| లాక్టోమీటర్ | పాల స్వచ్ఛతను కొలవడానికి. |
| స్పిగ్మోమీటర్ | రక్త పీడనం కొలవడానికి. |
| బారోమీటర్ | వాతావరణ పీడనం కొలవడానికి. |
| మానో మీటర్ | వాయు పీడనం కొలవడానికి. |
| సిక్స్ కనిష్ట, గరిష్ట ఉష్ణోగ్రత మాపకం | అత్యల్ప, అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి. |
| ఇ.ఇ.జి. (ఎలక్ట్రో ఎన్‌సెఫిలో గ్రాఫ్) | మెదడులోని తరంగాలు రికార్డ్ చేయడానికి. |
| ఇ.సి.జి. (ఎలక్ట్రో కార్డియో గ్రాఫ్) | గుండె చలనం తెలపడానికి. |
| అమ్మీటర్ | విద్యుత్ ప్రవాహాలు కొలవడానికి. |
| వోల్ట్ మీటర్ | విద్యుత్ పొటెన్షియల్ భేదం కొలవడానికి. |
| కెపాసిటర్ | విద్యుదావేశాలను నిల్వ ఉంచడానికి. |
| ఆడియో మీటర్ | ధ్వని తీవ్రతను కొలవడానికి. |
| క్రయో మీటర్ | అతి స్వల్ప ఉష్ణోగ్రత కొలవడానికి. |

## గతంలో అడిగిన ప్రశ్నలు

1. **400 గ్రాముల రాయి బరువు న్యూటన్లలో?**

   ఎ) 0.4 న్యూ. బి) 0.41న్యూ. సి) 3920 న్యూ. డి) 3.9 న్యూ.

2. **శక్తికి ప్రమాణం?**

   ఎ) కిలో బి) న్యూ. సి) జౌల్ డి) వాట్

3. **ఉష్ణోగ్రతకు ప్రమాణం?**

   ఎ) క్యాండెలా బి) మోల్ సి) రేడియన్స్ డి) కెల్విన్

4. **ఎస్.ఐ. ప్రమాణంలో పొడవు, ద్రవ్యరాశి, ఎలక్ట్రిక్ కరెంట్‌లకు మీటర్, కి.గ్రా, ఆంపియర్ అనేవి మూల ప్రమాణాలు. అయితే కాలానికి ప్రమాణం?**

   ఎ) సెకన్ బి) నిమిషం సి) గంట డి) రోజు

5. **కాంతి సంవత్సరం దేనికి సంబంధించింది?**

   ఎ) శక్తి బి) వేగం సి) కాలం డి) దూరం

www.sakshieducation.com

**6. 1 మైలు = —— కి.మీ.?**

ఎ) 1.61 బి) 1.91 సి) 1.24 డి) 1.31

## సమాధానాలు

1) డి 2) సి 3) డి 4) ఎ 5) డి 6) ఎ

www.sakshieducation.com